నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 20, మార్చి 2024 పేజీలు - 8

# దొంగతనం కేసులో నిందితునికి 6 నెలల జైలు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్

నల్గొండ జిల్లా బ్యూరో: మల్లెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నాగర్ కర్నూల్ వెల్దండ గ్రామానికి చెందిన దేరంగుల సంపంగి నాగేష్ తండ్రి బుచ్చయ్య మోట ర్ సైకిల్ దొంగతనానికి పాల్పడగా ఇతనిపై మల్లెపల్లి పోలీస్ స్టేషన్లో ఐపీసీ సెక్షన్ 379 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఆధారాలు కోర్టుకు సమర్పించగా నేడు అడిషనల్ జెఎఫ్‌సిఎం జడ్జి, నల్గొండ కెవిఎస్ హరిష్ బాబు నిందితునికి 6 నెలల జైలు శిక్ష విధించారని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసిన నిందితునికి శిక్షపడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ ఎస్సై వి. వీరబాబు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రూపాంజలి, కొండమల్లెపల్లి సిఐ ధనుంజయ, ప్రస్తుత ఎస్సై రాంమూర్తి, సిడిఓ వై నగేష్, డి. శ్రవణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కోడ్ ఉన్నందున శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టవద్దు

### కొనసాగుతున్న పనులు, టెండర్ ప్రక్రియ, ప్రారంభం చేపట్టని పనుల వివరాలు అందించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

చివ్వెంల మేజర్ న్యూస్: జిల్లాలో లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వివిధ శాఖల ద్వారా నాన్ స్ట్రాట్ పనులు ప్రారంభించనవి పనులు వివరాలను సత్వరమే అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వె ంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరరేట్‌లో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర శాఖల ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఎంసీసీ నోడల్ అధికారి డిఎఫ్‌వో సతీష్ కుమార్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ కు ముందు జరుగుతున్న పనులు అలాగే కోడ్ తదుపరి ఉన్న పనులు, టెండర్ ప్రక్రియలో గల పనుల వివరాలు సత్వరమే అందించాలని సూచించారు. జిల్లాలో మోడల్ కోడ్ కాండక్ట్ అమలులో ఉన్నందున నాలుగు నియోజకవర్గాలలో ఎక్కడా కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టరాదని సూచించారు. కోడ్‌కు ముందు జరుగుతున్న పనులు యధావిధిగా కొనసాగింపులు చేసుకోవచ్చని సూచించారు. నీటి పారుదల, రోడ్డు భవనాల శాఖ, పంచాయతీ రాజ్,




మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపాలిటీలు వ్యవసాయశాఖ, ఎస్,సి, బి,సి వెల్ఫేర్ తదితర శాఖల పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఈఈపిఆర్ ఎం. వేంకటేశ్వరరావు, ఈఈ ఇరిగేషన్ రమేష్, ఈఈ ఆర్ అండ్ బి జి. భాస్కర్ రావు, టిఎస్ఐడిసి రమేష్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డిఇ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా ఓటును సద్వినియోగం చేసుకోవాలి

నల్గొండ జిల్లా బ్యూరో




ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ తన ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె టిటిడిసిలోని జిల్లా సమాఖ్య భవనంలో పార్లమెంట్ ఎన్నికల స్వీప్ కార్యక్రమాలలో భాగంగా క్రమబద్ధమూన ఓటరు విద్యపై మహిళా సంఘాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మే నెలలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సరైన నాయకున్ని ఎన్నుకునే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. డిఆర్డీవో నాగరెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, తదితరులు మాట్లాడారు.

# మహావిష్ణు అలంకారంలో లక్ష్మీ సమేత నారసింహుడు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు స్వామివారు శ్రీమహావిష్ణు అలంకారంలో గరుడ వాహనసేవపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. విష్ణుమూర్తి అలంకారంలో గరుడ వాహనంపై ఆలయ మాడవీధుల్లో స్వామి వారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు లక్ష్మీ సమేత నారసింహుడు. రథోత్సవం, 8 గంటలకు స్వామివారి దివ్య విమాన రథం ఊరేగింపు వైభవంగా జరపనున్నారు. మరోవైపు రాత్రి 8 గంటలకు రథోత్సవంలో భాగంగా స్వామివారి దివ్య విమాన రథంపై ఊరేగింపు సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ బందోబస్తు చేశారు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ తరువాత 2వ సారి రథోత్సవ తంతును స్వామివారి మాడవీధుల్లో నిర్వహిస్తుండటంతో పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ ఈవో ఎం. భాస్కరరావు, ఉప కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 33,65,322.

# అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు రాత్రి రథోత్సవం సంబరాలు అంబరాన్నంటాయి. కొండపైన ప్రధాన ఆలయం చెంత ఆలయ తిరు మాడ వీధుల్లో శాస్త్రోక్తంగా రథోత్సవ తంతును నిర్వహించారు. ఆలయ పునర్ నిర్మాణం అనంతరం రెండవసారి రథోత్సవ ఘట్టాన్ని కొండ పై నిర్వహించడంతో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. సోమ వారం అమ్మవారిని పెండ్లాడిన నారసింహుడు మంగళవారం లక్ష్మీసమేతుడై ప్రచార రథంలో ఆశీనులై యాదగిరిగుట్ట కొండ పై ఆలయ తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను తన్మయపరిచారు.వేదపారాయణాలు, అర్చకుల మంత్రోచ్ఛారణలు, సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాల హోరులో రథోత్సవ ఘట్టం కన్నుల పండువగా సాగింది. లోకకల్యాణం కోసం లక్ష్మీదేవిని పెండ్లాడిన నృసింహుడి జంటను చూడటానికి స్థానికులు,భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడి రాత్రి 8.45 గం. మొదలైన రథోత్సవ మహాఘట్టం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. రెండు గంటలపాటు ప్రచార రథంలో ఆశీనులైన లక్ష్మీసమేత యాదగిరీశుడు పట్టణ వీధుల్లో ఊరేగుతూ భక్తులను ఆనందపరవశంలో ముంచెత్తారు. రథోత్సవ ఊరేగింపులో పెద్దమొత్తంలో పాల్గొన్న యువకులు తమదైన శైలిలో నృత్యాలు, డ్యాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. మరోవైపు మహిళల కోలాట నృత్యం శ్రీ లక్ష్మీ శ్రీనివాస కోలాట భజన మండలి హైదరాబాద్ రథోత్సవ ప్రచార రథం ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రచార రథంలో యాదాద్రీశుడి జంట ఊరేగుతున్నంత సేపు భక్తుల జయజయ ధ్వానాలతో ఆలయ తిరు మాడ వీధులు మార్మోగాయి. "యాదగిరివాసా గోవిందా...యాదాద్రీశా గోవిందా" అనే నామస్మరణతో కొండ పై ఆలయ తిరువీధులు పెక్కటిల్లాయి. మరోవైపు రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా రాచకొండ సీపీ ఆదేశాల మేరకు పర్యవేక్షణలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో రథోత్సవ ప్రచార రథం ఊరేగింపు మహాఘట్టం ప్రశాంతంగా ముగిసింది. భారీ బందోబస్తు నడుమ ప్రచార రథం ఊరేగింపు వేడుక ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ఆలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. తమకు సహకరించిన స్థానికులకు, భక్తులకు పేరుపేరునా పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకులు వల్లపు విజయ్ కూతురు జన్మదిన వేడుకలు



భువనగిరి మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయుకులు వల్లపు విజయ్ కూతురు హిమాన్షిత జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణంలోని ప్రముఖ దేవాలయం పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి భగవంతుని ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, రాష్ట్ర ఎరుకల నాంచారమ్మ ఉత్సవ కమీటి చైర్మన్ కుతాడి సురేష్, ఎలిమినేటి మహేందర్ రెడ్డి, గాజుల నవీన్, మిరియాల శేషు తదితరులు పాల్గోన్నారు.

## బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కమీటి ఎన్నిక



భువనగిరి మేజర్‌న్యూస్ః గిరిజన మోర్చా నూతన కమీటిని జిల్లా అధ్యక్షులు అజ్మీర కీషన్ నాయక్ ఆద్వర్యంలో మంగళవారం ఎకగ్రీవంగా ఎనుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా భానోత్ శంకర్ నాయక్, బుడ్డ నరేష్ నాయక్, భూక్యా గణేష్ నాయక్, దిరావత్ లావుడ్య నాయక్, ప్రదాన కార్యదర్శిగా మాల్లోతు రమేష్ నాయక్, కార్యదర్శులుగా బాణోత్ బాలు నాయక్, రాజ్ కుమార్ నాయక్, ధరావత్ వెంకటేశ నాయక్, బానోత్ బిచ్చా నాయక్, కోశాధికారిగా వాంకడోత్ సాయి కుమార్ నాయక్, అధికార ప్రతినిధులుగా అలిగిరి వెంకటేశ్, గుగులోత్ శంకర్ నాయక్, మాలోత్ వినోద్ నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమములో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేష్ నాయక్ పాల్గోన్నారు.

## కుమ్మరి సామాజిక వర్గానికి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### – తాడూరి బిక్షపతి



భువనగిరి మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని కులాలకు ఇచ్చినట్టు కుమ్మరి కులానికి కూడ కార్పోరేషన్ ఇవ్వాలని మాజీ కైన్సిలర్ తాడూరి బిక్షపతి కోరారు. అదేవిదంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లా ఉచితంగా స్దలం ఇవ్వాలని మరియు సబ్సిడిపై కుమ్మర్లకు రుణాలు ఇవ్వాలని, 1000కోట్లతో కార్పోరేషన్ నిధి ఏర్పాటు చేయాలని, కుమ్మర్లు రాష్ట్రంలో 3శాతం ఉన్నందున, తమకు కూడ రాజకీయ పదవులలో స్దానం ఇవ్వాలని కోరారు. తాము కుండలు అమ్ముకొనుటకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. స్దానిక సంస్దలలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంగ్రెస్ నాయకుఉల మంగళవారం ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అందరి సంక్షేమం కోసం ముందు ఉండి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, డాక్టర్ కె వెంకటేశ్వర్లు, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహా, మండల నాయకులు కూరేళ్ల ఉప్పలయ్య, గనగాని నర్సింహ, బుంగపట్ల యాకయ్య, చిర్రబోయిన కొమురయ్య, ఎవరెస్ట్ యూత్ అధ్యక్షుడు బాలెంల మధు, జినుకల కనకయ్య, యువజన సంఘం మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఎండి అయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ

### మంత్రి ఉత్తమ్ దంపతుల చొరవ

### 43 రకాల పనులకు నిధుల మంజూరు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో రోడ్లు, బ్రిడ్జిలకు మహర్దశ పట్టనున్నది. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతుల ప్రత్యేక చొరవ చూపడంతో నియోజక వర్గంలో పలు రోడ్లు, బ్రిడ్జిలకు నిధులు మంజూర య్యాయి. ఈ మేరకు 15వ తేదీన ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. నియోజకవర్గంలోని రోడ్లు, బ్రిడ్జిల మరమ్మతులతో పాటు అవసరమైన చోట్ల నూతన బీటీ రోడ్ల నిర్మాణం, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. మొత్తం 43 రకాల పనులకు నిధులు మంజూరయ్యాయి. ఎంఆర్ఆర్, సీఆర్ఆర్ గ్రాంట్లతో పాటు పలు పథకాల నుంచి నిధులు మంజూరు కావడం పట్ల నియోజకవర్గంలోని నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పార్టీ మారడం సరికాదు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఆర్.ఎస్.ప్రవీణ్ బిఎస్పీ పార్టీ మారడం సరికాదని, మండం లంలోని జనంపల్లి గ్రామ శాఖ బిఎస్పి అధ్యక్షులు వంగాల నవీన్ అన్నారు. మాట్లాడుతూ మోసగాడు, నయవంచకుడు ఆర్ఎస్ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ బహుజన వర్గాలకు అన్యాయం చేయాలని, బిఎస్పీ పార్టీలో చేరి నేడు పేద ప్రజల ఆశలను తుంగలోకి తొక్కి బీఎస్పీ అధినేత్రి పై బిజెపి నాయకుల ఒత్తిడి అంటూ తప్పుడు ప్రకటనలు చేయడం మంచి విధానం కాదని ఆయన అన్నారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీని బలోపేతం చేస్తానని చేప్పి 90శాతం బహుజనులను మోసం చేశారని వంగాల నవీన్ అన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### సిడిపిఓ కవిత

### – అంగన్వాడి కేంద్రాలకు ఎత్తు కొలతల పరికరాలను అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : పోషణ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిడిపిఓ కవిత అంగన్వాడి సిబ్బందిని కోరారు. మంగళవారం మండల కేంద్రం లోని సిడిపిఓ కార్యాలయంలో ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో చేయవలసిన కార్యక్రమాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్‌హెచ్‌టిఎస్ యాప్‌లో మార్చ్ 1నుండి చేయవలసిన ఇంటింటి సర్వే గురించి టీచర్స్ కు అవగాహన కల్పించినారు. ఈ నెల 9 నుంచి 23 వరకు జరుగుతున్న పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. సూచించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో చిరుధాన్యాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యాలు, పప్పులు, పండ్లు, కూరగాయలు వేరువేరుగా తీసుకునే విధంగా గర్భిణీ స్త్రీలు బాలింతలకు చెప్పాలన్నారు. ప్రతి ఇంటిలో ఆకుకూరలు, పండ్ల మొక్కలు పెంచు కునే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ సూపర్వైజర్లు సరస్వతి, రోజా, సుజాత శివేష, పారిజాత అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## నేడు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

### రుద్రాక్షి నరసింహ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఫ్రెండ్స్ యూత్ క్లబ్ నిడమనూరు వారి ఆధ్వర్యంలో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. స్థానిక విద్యుత్ కార్మిక సంక్షేమ భవన్(1104) యూనియన్ ఆఫీస్ ఔట్‌డోర్ స్టేడియం దగ్గర గొల్లగూడ, నల్లగొండలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. 1.నవత రోడ్డు రవాణా సంస్థలో 50 ఖాళీలు, ఉద్యోగాలు క్లర్క్స్, విద్య అర్హతలు ఇంటర్, డిగ్రీ పాస్. 2.పవన్ మోటార్స్ ప్రైవేట్ కంపెనీలో 20 ఖాళీలు విద్యార్హతలు ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పాస్ ఉద్యోగాలు సేల్స్, సర్వీస్, టెలి కాలింగ్, 3. గ్రో కంపెనీ 20 ఖాళీలు విద్య అర్హతలు ఇంటర్, డిగ్రీ పాస్. ఉదయము 10 గంటల నుండి ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి అఖిల్ కుమార్ ప్రకటన చేయడం జరిగింది. సంప్రదించవలసిన సెల్ నెంబర్లు : 8328157483, 7032649925.

# వీధి కుక్కల ధాడీ నుండి ప్రజలను రక్షించండి



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్‌ఃమండల పరిదిలోని హనాజీపురం గ్రామానికి చెందిన గుజ్జ అఖిల్(10),నాలుగవ తరగతి విద్యార్ధి. తన ఇంటి ముందు ఆటలాడుకుంటుండగా ఊర కుక్కలు ఒక్కసారిగా బాలుడిపై దాడీ చేసి తీవ్రంగా గాయపరిచినాయి.వెంటనే తేరుకుని ఇంటిలోకి పరిగెత్తుకుని తన ప్రాణాలను కాపాడుకోవడం జరిగినది.బాలుడి మొఖంపైన,చేతుల మీద కరవడంతో,వెంటనే భువనగిరి ఏరియా ఆసుపత్రికి తీసుకుని రాగ,అక్కడి వైద్యులు పరీక్షించి,గాయాలు ఎక్కువ ఉండడంతో హైద్రాబాద్‌లోని కోరుంట్ల ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగినది.అయిన అక్కడి వైద్యులు కూడ ఉస్మానియా ఆసుపత్రికి రెఫర్ చేసినట్టు బందువులు తెల్పారు.అక్కడ అ బాలుడికి పూర్తి వైద్యం అందించినారు. ఈ సందర్బంగా భాదిత కుటుంబ సభ్యులు మాటలాడుతు తమ గ్రామములో ఊర కుక్కలు చాలా ఉన్నాయని,వాటి వలన చిన్నారులకు,వృద్దులకు ఆపద పోంచివున్న దని, సంబందిత అధికారులు వాటిని నిర్ములించాలని కోరినారు.ఇప్పటికే గ్రామములో పలువురుపైన ఊర కుక్కలు దాడులు చేసాయని,అయిన అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు.

# సిపిఎం మతోన్మాదంపై పోరాటాలకు సిద్దం కావాలి

## – ఎండి జహంగీర్



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃవీర తెలంగాణ సాయిధ పోరాటంలో కీలకపాత్ర పోసించిన నాయకులుగా,భూమి,బుక్తి,వెట్టిచాకరి నుండి విముక్తి కోసం పోరాటం చేసిన వీరనారిగా మల్లు స్వరాజ్యం నిలిచినారని,అందుకు ఆమే స్పూర్తితో పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించాలని జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.ఈ నేపద్యంలో ఈ 10సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వ హయంలో ప్రజాలకు ఉపయోగపడే పధకాలను పక్కకు పెట్టి,మతోన్మాద ముసుగులో దేశాన్ని ముంచాలని బిజెపి ప్రభుత్వం చేసినదని తెల్పారు.అందుకు రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా బిజెపి ఓడించి దేశ సమైఖ్యతను కాపాడుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,జిల్లా కమీటి సభ్యులు మాయ కృష్ణ,గడ్డం వెంకటేశం,నాయకులు వనం రాజు,లావుడియ రాజు,ఎండి సలీం,వడ్డబోయిన వెంకటేశ్ పాల్గోన్నారు.

# వైన్స్ షాపుల తనిఖీ

మోత్కూర్ మేజర్ న్యూస్ః ఎన్నికల కోడ్ అమల్లోకి వ చ్చిన నేపథ్యంలో స్థానిక వైన్ షాపులను ఎక్సైజ్ ప్రొహిబిషన్ జిల్లా ఈఎస్ సైదులు తనిఖీ చేసి స్టాక్ వివరాలు తీసుకునా్రను. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి, ఎస్సై క్రాంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

# మల్లు స్వరాజ్యం వర్ధంతి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర మరువలేనిదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనం లో స్వరాజ్యం రెండవ వర్ధంతి సభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 సంవత్సర వయసులోనే తుపాకీ చేతబట్టి దొరలకు జాగిర్దారులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడుతూ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొంటూ పోరాటం కొనసాగించిందని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం పనిచేసినప్పుడే ఈ దేశంలో ప్రజాస్వామ్యం మనగడ సాగిస్తుందని అన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు. మండల కమిటీ సభ్యులు ముత్తయ్య, విష్ణుమూర్తి సోమయ్య యాదగిరి పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు





స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని వారి ఆశయాలు కొనసాగిస్తామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం జీకే అన్నారం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నల్గొండ ఆధ్వర్యంలో సంకల్ప హాస్పిటల్, ప్రభుత్వ రాములబండ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని పెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. భూమి భుక్తి విముక్తి పోరాటాలు ద్వారానే నిజాం నిరంకుశ జాగీర్ దేశముకుల పాలన అంతమైందని అన్నారు. మల్లు స్వరాజ్యం తన పదకొండవ ఏట నుండి ప్రజా ఉద్యమాలలో పాల్గొని తుంగతుర్తికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై తన జీవితాంతం ప్రజల కోసం పోరాడిందని అన్నారు. నేటి పాలకులు మద్యం మత్తు పదార్థాలు నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందుతున్నాయని అన్నారు. ప్రజలు విద్యా వైద్యం ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని గ్రామాలలో వృద్ధులు పిల్లలు సరియైన పౌషక ఆహారము లేక సరియైన వైద్యం చేయించుకోలేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా అత్యధిక మంది ప్రజలు తమ ఆరోగ్యాలను పరీక్షించుకొని ఉచితంగా మందులు పొందారని అన్నారు. రాములబండ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రభుత్వం వారిచే డాక్టర్ తిరుమల్ డాక్టర్ భాస్కర్, పద్మ సూపర్వైజర్, నల్లగొండ పట్టణం ప్రకాశం బజార్‌లో గల సంకల్ప ఆసుపత్రి బృందం డాక్టర్ కరీముల్లా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లీనా మాధురి, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రజ్వల, చిన్న పిల్లల డాక్టర్లు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున కమిటీ సభ్యురాలు కొండ అనురాధ గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న మండల కమిటీ సభ్యులు బొల్లు రవీందర్ కుమార్, సంకల్ప ఆసుపత్రి సహాయకులు రాము శ్రీకాంత్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** సుందరయ్య కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో భూమి కోసం, భుక్తి కోసం,



పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన మాజీ తుంగతూర్తి శాసనసభ్యురాలు మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమీటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రామాలను కదిలించి ప్రజలను చైతన్య వంతం చేయడంలో మల్లు స్వరాజ్యం ముందుండి పోరాటం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండు వెంకటనర్సు, బుర్రు అనిల్ కుమార్, దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, గుండు లక్ష్మీ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మృతి



సిపిఎం, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ద్వితీయ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు ర్పించారు. అనంతరం జరిగిన సభలో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏళ్ళ వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారన్నారు. తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవటం, వారికి శిక్షణ ఇవ్వటంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తుఫాకీ పట్టి నైజాం సంస్థానానికి వ్యతిరేకంగా ప్రజాకారులకు సింహస్వప్నంగ నిలబడ్డారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో ముఖ్యంగా మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమని తెలిపారు. నాటి డిమాండ్లే నేటికీ అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. భూమికోసం, ఇంటి కోసం సంవత్సరాల తరబడి కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలోని కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో స్వరాజ్యంతో పాటు అనేకమంది నాయకులు నాయకత్వం వహించారని, అందులో వారు ఒకరని చెప్పారు. అందుకే ఆమె పోరాట స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధం తోపాటు నాయకులను హత్యలు చేసినప్పుడు ఆ ప్రాంతాల్లో పార్టీని కాపాడటంలో ముందు ఉన్నారని తెలిపారు. నాటి దొరలు, భూస్వాములు, నైజాం రజాకార్ల పాలిట స్వరాజ్యం సింహ స్వప్నమన్నారు. 1945-48 సంవత్సరాల్లో సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి నైజాం సర్కారును గడగడలాడించారని పేర్కొన్నారు. జిల్లా పోరాట చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోయే యోధురాలు అని తెలిపారు. సమాజ మార్పు కోసం చివరి క్షణం వరకు అలుపెరగని పోరాటం చేసిన వీరవనిత అన్నారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, మహమ్మద్ సలీం, మల్లం మహేష్, దండం పల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలుపరాజ సైదులు, ఎం.బిక్షం, మారగొని నగేశ్, కోట్ల అశోక్ రెడ్డి, బి.పరిపూర్ణ చారి, మధుసూదన్ రెడ్డి, నర్సింహా, కందుల అశోక్, సలీవోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శిగా రత్నాపురం శ్రీశైలం



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిగా రత్నాపురం శ్రీశైలంను నియమిస్తు జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ నియామకం ఉత్తర్వులను అందజేసారు. ఈ సందర్బంగా నూతనంగా భువనగిరి పట్టణ ప్రదాన కార్యదర్శిగా తనను నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కు, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరధకు ప్రత్యేక ధన్యవాంలు తెల్పారు. ఈ సందర్బంగా రత్నాపురం మాటలాడుతు గతంలో తాను రెండు సార్లు యువమోర్చా పట్టణ అధ్యక్షులుగా పని చేసినానని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేసిన అనుభవం ఉన్నదని, ఈ పదవితో తాను బిజెపి సిద్దాతాలను ప్రజలలోకి తీసుకుపోతానని తెల్పారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న శాలిగౌరారం మండలం జాలోనిగూడెంలోని ముస్లింలకు మండల బిజెపి అధ్యక్షుడు జమ్ము రమేష్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక మసీద్‌లో ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం ముస్లింల ఉపవాస దీక్షను వదిలి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వము ఆదుకోవాలి

## ఇస్లావత్ సురేందర్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పాలెం తండా గ్రామ పంచాయతీలోని చౌల తండాలో ఇస్లావత్ సురేందర్ తండ్రి శంకర్ గత 20 సంవత్సరాలుగా మంచం మీద ఉండడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన కొడుకు కాళ్లు చేతులు పని చేయకపోవడంతో తెలంగాణ లోని అన్ని దావకానకు వెళ్లి చూపించారు. అన్ని గుళ్ళకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. భూములమ్మి వైద్యం చేయించారు. ప్రతినెల వైద్యం చేయించాలంటే తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, కూలి పని చేసే బతుకుతోళ్ళమని, ప్రభుత్వము మరియు దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రులు ఇస్లావత్ శంకర్ తులసి, సోదరుదు ఉపేందర్ అన్నారు. ఇంట్లో ఉన్న బ్యాటరీ వీల్చరు ఖరాబ్ కావడంతో దాని బ్యాటరీ ఖర్చు సుమారు పదివేల రూపాయలు. బ్యాటరీ మార్చాలంటే తమకు స్తోమత లేదని, అదే విధంగా ప్రతినెల వైద్య ఖర్చులకు దాతలు ఆదుకోవాలని వారు కోరారు.

# ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ జబ్బార్‌కు ఘన సన్మానం

## ముస్లిం నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ బాజాన్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ఎంఏ జబ్బార్‌ను ముస్లిం నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ బాజాన్ ఆధ్వర్యంలో 26వ వార్డులో ఘనంగా సన్మానించారు. ఆయనకు పలువురు ముస్లిం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. షేక్ బాగ్దాద్ అలీ, నజీర్, సుజావుద్దీన్, ఖాసిం, వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్, షమ్మీ పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జబ్బార్‌కు ఘన సన్మానం

## 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ దాదావలి



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జబ్బార్‌ను 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ దాదావలి ఘనంగా సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీకృష్ణ గొర్రెల పెంపకం దారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కొమ్మాయిగూడెం శ్రీకృష్ణ గొర్రెల పెంపకం దారుల సంఘం నూతన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తిరుపాల మల్లయ్య యాదవ్, కార్యదర్శిగా బెల్లి లింగస్వామియాదవ్, ఉపాధ్యక్షులుగా రేపాక లింగస్వామియాదవ్, డైరెక్టర్లుగా సాగర్ల శేఖర్, బుర్ర శ్రీశైలం, మచ్చ మహేష్, జాల చంద్రయ్య, దగ్గుల మారమ్మ, జల్లెల లలిత ఎన్నికయ్యారు.

# నమ్మిన సిద్దాంతానికి కట్టుబడిన నాయకుడు మునుకుంట్ల ఎల్లయ్య



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కడవరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన కమ్యూనిస్టు నాయకుడు మునికుంట్ల ఎల్లయ్య అని సిపియం మండల కార్యదర్శివర్గ సభ్యుడు గాదె నరేందర్ అన్నారు. సిపియం సీనియర్ నాయకులు మునుకుంట్ల ఎల్లయ్య మూడవ వర్థంతి సందర్బంగా పట్టణ కమిటి ఆద్వర్యంలో స్మారక స్థూపంవద్ద జోహార్లు అర్పించి కళాకారులు పాటలు పాడారు. ఈ సందర్బంగా గాదె నరేందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే ఉన్నత భావాలతో కమ్యూనిస్టు కార్యకర్తగా ఎదిగి పట్టణ కేంద్రంలో పేదల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి అనేక మంది కార్యకర్తలను తయారు చేశారన్నారు. భూమి లేని పేదలకు భూమి పంచాలని, కూలీ రేట్లు పెంచాలని, సారా వ్యతిరేక ఉద్యమంలో ముందుండి నడిపారన్నారని ఆయన అన్నారు. గీత కార్మిక సంఘంలో అనేక భాద్యతలు చేపట్టి గీతవృత్తి పరిరక్షణ కోసం, గీత కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమించారన్నారని నిత్య అధ్యయణ శీలిగా మార్క్సిస్టు దృక్పదాన్ని అలవర్చుకుని కడదాకా నిబద్దతగలిగిన కార్యకర్తగా ఎల్లయ్య ఉన్నారని మునుకుంట్ల ఎల్లయ్య కలలుగన్న సమాజం రావాలంటే వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని, గాదె నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, కల్లూరి నగేష్, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నాయకులు గొరిగె సోములు, బావండ్లపల్లి సత్యం, పిఎన్‌ఎం నాయకులు ముత్యాలు, మునికుంట్ల లేనిన్, గంజి అశోక, రాసాల రమేష్ వెంకట్ రెడ్డి, అనిత, రూప తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

## ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు

## – వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపుల పై దాడులు నిర్వహించిన ఎస్ఐ



మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని దుబ్బకాలువ, రామకృష్ణపురం, పలివెల గ్రామాలలో కొంత మంది అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో దొరికిన మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా గ్రామాలలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే స్థానికులు ప్రజాప్రతినిధులు చెప్పాలని కోరారు.

# టియూఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా సురపంగ గణేష్



భువనగిరి మేజర్న్యూస్ఃభువనగిరి నియోజక వర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా సురపంగ గణేష్ను నియమిస్తు నియోజక వర్గ అధ్యక్షులు జోగు అంజయ్య,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టోఫర్ ఆదేశాల మేరకు నియామ కపు పత్రంను అందజేసారు.ఈ సందర్భంగా గణేష్ మాటలాడుతు ఉద్యమకారుల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెల్పారు.అందుకు తనకుఈ భాధ్యతను అప్పగించిన వారికి ధన్యవాదంలు తెల్పారు.ఈ కార్యక్రమములో కదిరేణి స్వామి,మల్లం వెంకన్న,మంటి రమేష్,శంకర్ లింగయ్య తదితరులు పాల్గోన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు
## - గూడపూర్ వద్ద చెక్ పోస్ట్ ప్రారంభం
## - విస్తృతంగా వాహన తనిఖీలు



మునుగోడు, మేజర్న్యూస్ : ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చందా వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా రెవెన్యూ,మండల పరిషత్ మరియు పోలీస్ సిబ్బందితో కలిపి గూడపూర్ వద్ద చెక్ పోస్ట్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు.కేంద్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటర్లను ప్రలోభ పేట్టే నగదు ఇతర వస్తువులను అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం గట్టి నిఘా పెట్టింది అన్నారు. ఎవ్వరు కూడ యాభై వేలకు మించి ఎటువంటి నగదును తీసుకువెళ్ళరాదని సూచించారు.అదే విధంగా ఓటర్ లను ను ప్రలోబ పెట్టే ఎటువంటి వస్తువులను (గిఫ్ట్ ఆర్టికల్) ను క్యారీ చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయభాస్కర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్ల ప్రక్రియ

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కోసం నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ముగిసింది. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి గాలి శ్రీనివాస్ నాయుడు, చింతకుంట్ల రామిరెడ్డి, నాళం రాజయ్య, ఎస్ఆర్కె మూర్తి, యలకా సుధాకర్ రెడ్డి, సాధు శరత్ బాబులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉపాధ్యక్ష పదవికి గట్ల నర్సింహారావు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, బండి వీరభద్రం, తూములూరి సీతారామరాజు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల ప్రధాన అధికారి వెజెళ్ళ రంగారావు, ఉప అధికారి జానీపాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లిఖార్జునరావులు తెలిపారు. 22వ తేదీన నామినేషన్ల ఉప సంహరణ, 28వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అదే రోజు ఫలితాలు ఉంటాయన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ముదిరెడ్డి రంగారెడ్డి



పెన్పహాడ్, మేజర్న్యూస్ : మండల పరిధిలోని మాచారం గ్రామ ఆవాసం విద్యా నగర్ గ్రామానికి చెందిన చిత్రం ముత్తయ్య మంగమ్మల కుమారుడు చిత్రం శివ అనారోగ్య కారణంగా సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి వెళ్లి శివను పరామర్శించి, తక్షణ సహాయంగా రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం శివకు మెరుగైన వైద్యం అందిచాల్సిందిగా వైద్య సిబ్బందిని కోరారు. పరామర్శించిన వారిలో రాజేష్ అన్న యువసేన సభ్యులు పల్లె సైదులు, ఇటికాల రోషిబాబు, చిత్రం సురేందర్, ఇటికల రాజేష్, లోడంగి విజయ్ ఉన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

## ఓటర్లకు భరోసా కలిగించేందుకు

# ఫ్లాగ్ మార్చ్ చేసిన పోలీస్‌లు

పెన్పహాడ్, మేజర్న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే ఐపీఎస్ ఆదేశాల మేరకు, మండల పరిధిలోని మంగళవారం సాయంత్రం ఎస్ఐ పేరిక రవీందర్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత, భరోసా కల్పించడానికివర్గ, బేధాలు లేకుండా అల్లర్లు జరగకుండా శాంతి భద్రతలు కల్పించడానికి సాయుధ పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ జరిగిందన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరెడ్డి, కేంద్ర సాయుధ బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.



# టిఎమ్మార్పీఎస్ నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు



పెన్పహాడ్, మేజర్న్యూస్ : టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు, యువసేన రాష్ట్ర కోఆర్డినేటర్ మంచాల యాదగిరి ఉత్తర్వుల ప్రకారం ఆ సంఘం సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు మాదిగను నియమిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని నాగరాజుకు అందచేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పాపయ్య నాయకత్వాన్ని బలోపేతం చేసి, ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు నియోజకవర్గంలో ఉన్న యువతను ఉద్యమంలో భాగస్వాములు అవుతావని పేర్కొన్నారు. మాదిగలు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ జాతి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడపురి ఉపేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య, దుబ్బ రమేష్, వంగాల ఎంకన్న, రావూరి విజయభాస్కర్, బాణాల అబ్రహం, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి కృష్ణ, ఒగ్గు వినోద్ పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు అందరి బాధ్యత : నాబార్డ్

## అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ

యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో మంగళవారం అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ కృవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు, వారి బృందం నాబార్డు తెలంగాణ వారు సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు,భూసార పరీక్షల ఆవశ్యకత,భూసార సంరక్షణ,రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందుల్లో భాగంగా అజీవ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి శిక్షణా కార్యక్రమం లో అనేక అంశాలపై శిక్షణఇచ్చారు. అంతే కాకుండా రైతు మహిళలకు భూసారపరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం, వ్యవసాయ మెలుకువలు, పెట్టుబడి తగ్గించి అధికా లాభాలు రావడానికి కావలసిన యాజమాన్య పద్దతులు వివరించారు. ఈ సందర్భంగా కేవలం 40 నిమిషాల సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతుకుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్పిఓ కు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కేయక్రమాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఇందులో పాలవుత్పత్తి మరియు పాల ఉత్పత్తుల తయారీకి కావలసిన కార్యక్రమాలు రూపొందించామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు ముంగిటకు వచ్చి అమలు చేసే ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డా.మంగల్దీప్ టూటీ వివిధ వరీ రకాలు, వాటి విశిష్టతలు, పంటలఅధిక దిగుబడికి మెళుకువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళుకువలు, రకాలు, యాజమాన్య పద్ధతులపై డా.చైతన్య వివరించారు. రైతు మహిళా సభ్యుల సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం పీస్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ, స్వరూప, మౌనిక, అనురాధ మరియు 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.



సూర్య



# కనుల పండువగా ప్రతిష్టా మహోత్సవాలు

## యాగశాల వద్ద విశేష పూజలు, హోమాలు









కోదాడ, మేజర్ న్యూస్ : కోదండ రామాలయం పునఃప్రతిష్టా మహోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. నాగుబండి రామ్మూర్తినగర్‌లో ఏర్పాటుచేసిన యాగశాల వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, రమేష్ దంపతులతో పాటు పలువురు భక్తులు పీటలపై కూర్చొని పూజల్లో పాల్గొన్నారు. దేవతామూర్తుల విగ్రహాలను ఊరేగింపుగా దేవాలయం వద్దకు తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**నేడు దేవతామూర్తుల ప్రతిష్ట, భారీ అన్నదానం**

కోదండరామాలయం పునః నిర్మాణంలో భాగంగా నేడు దేవతామూర్తులను వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టించనున్నారు. యాగశాల వద్ద దేవతామూర్తులకు కళ్యాణోత్సవ వేడుక నిర్వహించనున్నారు. పట్టణంలో టీటీడీ కళ్యాణ మండపం, కాశీనాథం ఫంక్షన్ హాల్, శ్రీమన్నారాయణ కాలనీ, పెరిక హాస్టల్, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్, యాగశాల వద్ద భారీ అన్నదానం నిర్వహించనున్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.

**నేడు ట్రాఫిక్ ఆంక్షలు**

పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా నుంచి బస్ స్టేషన్ వరకు పాదచారులకు మాత్రమే అనుమతి ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. టూ వీలర్స్, ఇతర వాహనాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

### ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి

# దళితులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### - పులిగిల్ల బాలయ్య



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కూలాల అబివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కార్పోరేషన్లకు చైర్మన్లను నియమించడం జరిగినది. అందులో భాగంగా ఎస్సీ కార్పోరేషన్‌కు నగరిగారి ప్రీతంను నియమించడంతో,వారి ప్రమాణ స్వీకార్చోవంనకు జిల్లా నుండి అత్యధిక దళితులు హజరు కావాలని తెలంగాణ రాష్ట్ర పిసిసి కన్వీనర్ పులిగిల్ల బాలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలయ్య మాటలాడుతు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 100 రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన "ఆరు గ్యారంటి హామీ పథకాలను" పూర్తి చేసారని తెల్పారు.దళితులకు రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెల్పారు. ఈ కార్యక్రమములో భువనగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, భువనగిరి మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి,మైలారం వెంకటేశం, మండల కార్యదర్శి బోల్లేపల్లి ఆశోక్,తెలంగాణ భూ సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను.

# తుర్కపల్లి బిజెపి మండల అధ్యక్షులుగా భానోత్ శత్రు నాయక్




తుర్కపల్లి, మేజర్‌న్యూస్ఃమండల బిజెపి అధ్యక్షులుగా భానోత్ శత్రు నాయక్‌ను నియమిస్తు ఉత్తర్వులను జారి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్.ఈ సందర్బంగా భానోత్ శత్రు నాయక్ మాటలాడుతు పార్టీ సిద్దాంతాలకు , ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ,నిబద్దత,క్రమశిక్షణ,చిత్తశుద్దితో వ్యవహరిస్తానని తెల్పారు. మండల పరిదిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెల్పారు. గ్రామాలలో కేంద్రంలోని నరేంద్రమోడీ చేస్తున్న సంక్షేమ మరియు అబివృద్ది పథకాలను వివరించి,పార్టీని ఇంటింటికి తీసుకుపోయి పటిష్టపరుస్తానని తెల్పారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి ధన్యవాదంలు తెల్పారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ప్రజల్లో

# ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్





**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో పలు మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియు తంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించడం జరిగింది అని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ తెలిపారు. పట్టణ కేంద్రంలో జిల్లా పోలీసుల, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతునేఉ స్థానిక వన్‌టౌన్ పరిధిలో గల పలు ప్రాంతాలలో లైన్‌వాడ, ఓల్డ్‌సిటి, చౌరస్తా, పివిఎన్ టాకీస్, అక్కచెల్మ, పూల్ సెంటర్, యాదవ సంఘం, క్లాక్‌టవర్, ప్రకాశం బజార్, వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్సీ డిఎస్పీ రమేష్, సీఐలు సత్యనారాయణ, డానియల్, కరుణాకర్, ఎస్ఐలు శంకర్, నాగరాజు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం మంగళవారం కన్నుల పండుగగా జరిగింది. ప్రతి సంవత్సరం లాగానే శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామంలోని ప్రధాన ఆలయం ముందు స్వామి అమ్మవారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా గ్రామస్తులు వీక్షించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కళ్యాణ మహోత్సవం దాదాపు రెండు గంటల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు గ్రామస్తులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి కల్యాణానికి భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో అలయం ప్రధాన కూడలి వద్ద భక్తులతో ఆలయ మండపం కిక్కిరిసిపోయింది. కళ్యాణ మండపంలో స్వామి అమ్మవార్లను అధిష్టింపజేసి కళ్యాణ ఘట్టాన్ని ఆరంభించారు. అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు కరతాల ద్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా వేణుగోపాల స్వామి శ్రీరుక్మిణి సత్యభామ మెడలో మాంగళ్యధారణ చేశారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ ఘట్టాన్ని తిలగించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనంద పరవశులైనారు.అనంతరం దేవి రెడ్డి నాగిరెడ్డి సత్తమ్మ, దేవి రెడ్డి సతీష్ రెడ్డి పల్లవి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్, మునుగోడు పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ఎం.నరేందర్, డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, గిర్దవార్ నాగరాజు, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కృష్ణయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మునుకుంట్ల వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు జాజుల అంజయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురిగి నరసింహ గౌడ్, బోయ సురేష్,బోయ లింగస్వామీ, జాజూల సత్యనారాయణ,వేణు తది తరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

శాలిగౌరారం మేజర్ న్యూస్ః పదవ తరగతి పరీక్షలు మంగళశారం రెండవ రోజు ప్రశాంత ంగా ప్రారంభమయ్యాయి. శాలిగౌరారం మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో రెండు మాదారంలో ఒక సెంటర్‌ను ఏర్పాటు చేసారు. రెండవ రోజు హిందీ పేపరుకు 337 మందిగా గాను 337 మంది హాజరైనట్లు మండల విధ్యాధికారి నాగయ్య తెలిపారు. మాదారం హై స్కూల్‌లో 98కి గాను 98, గీతాంజలి స్కూల్‌లో 112 గాను 122 జెడ్పీహెచ్‌ఎస్ శాలిగౌరారంలో 127 గాను 127 మందికి అందరూ పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు.

## జిల్లావ్యాప్తంగా ఇంజనీరింగ్ విభాగాల పనులు

# ప్రస్తుత పరిస్థితి పై వివరాలు సమర్పించాలి

## రెవిన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్గొండ జిల్లా బ్యూరోః జిల్లావ్యాప్తంగా ఇంజనీరింగ్ విభాగాల పనులు, ప్రస్తుత పరిస్థితిపై వివరాలు సమర్పించాలి రెవిన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్ ఇంజనీరింగ్ అధికారులను కోరారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై దిశా, నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణ చందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ.

# అవినీతి అక్రమాలకు పాల్పడినందుకే మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం

### అఖిలపక్షం మున్సిపల్ కౌన్సిలర్లు



తిరుమలగిరి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌గా పోతురాజు రజిని ఎంపికైనప్పటి నుండి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో తామంద రూ విసిగిపోయామని ఎవరిని సంప్రదించకుండా ఎలాంటి తీర్మాణాలు లేకుండా అధికారులతో కుమ్మక్కై అధిక బిల్లులు స్వాహా చేశారని స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం, మున్సిపల్ కార్యాలయంలో అక్రమంగా ఉద్యోగాలు నియమించడం పలు కారణాల వల్ల మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం చేయడం జరిగిందని ఇందులో స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ ప్రమేయం ఏమాత్రం లేదని అఖిలపక్షం మున్సిపల్ కౌన్సిలర్లు ప్రతికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతురాజు రజిని చేసిన అవనీతి అక్రమాలు ఖచ్చితంగా బట్టబయలు చేసి ప్రజలకు వివరిస్తామని చెప్పారు. పేద, దళితుల దగ్గర దళిత బంధు పథకంలో లక్షల రూపాయలు వసూలు చేసిన తనకు దళిత అనే పదం మాట్లాడే అర్హత లేదని చెప్పారు. నాలుగేళ్ల తన పరిపాలన పూర్తిగా అవినీతి మయమని అన్నారు. కేవలం సంవత్సరంలో రెండు మూడు సార్లు మాత్రమే మున్సిపల్ సమావేశాలు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌తో నిర్వహించి సమావేశంలో ఎవర్ని మాట్లాడనీయకుండా గొంతు నొక్కారని, అవినీతిలో రాష్ట్రంలో మొదటిస్థానం తిరుమలగిరి మున్సిపాలిటీకే దక్కుతుందని అందుకనే తనపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తామున్నామనే విశ్వాసం తిరుమలగిరి పట్టణ ప్రజలకు కల్పించామని అఖిలపక్షం కౌన్సిలర్లు అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు చాగంటి అనసూయ, పొన్నం రాజ్యలక్ష్మి, పత్తిపురం సరిత, కుదురుపాక శ్రీలత, కన్నబోయిన రేణుక, గిల కత్తుల ప్రియులతచ రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అణువు అణువులో దేవుడు ఉంటాడు

### త్రిదండి చినజియార్ స్వామి

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః ప్రతి అణువు అణువులో దేవుడు ఉంటాడని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజియార్ స్వామి పేర్కొన్నారు. సోమవారం రాత్రి నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ సీతారమచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన నూతన రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చినజియార్ స్వామి భక్తులను నిర్దేశించి మాట్లాడుతూ దేవుడు మనలోని చెడు భావాలను కడిగి మంచి భావాలను పంచుతాడని అన్నారు. రాములబండ గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయం అత్యంత ప్రాచీనమైనదని అన్నారు. శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ కెప్టెన్ దోమలపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 22న ఉదయం 6 గంటలకు రథోత్సవం వైభవంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమలపల్లి ప్రభాకర్ రావు, దోమలపల్లి అమరేందర్ రావు, కుటుంబ సభ్యులు, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన నేపూరి మహిపాల్ రెడ్డి కుటుంబాన్ని మంగళవారం మందుల సామేల్ పరమార్శించి మహిపాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. స్థానిక గాంధీనగర్‌లో కూరేళ్ల లక్ష్మి మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరమార్శించి నివాళులర్పించారు. మండలంలోని దాచారం గ్రామంలో కామిల వెంకటయ్య మరణించగా ఆయన కుటుంబాన్ని పరమార్శించి వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడంతోపాటు, 5000 రూపాయల ఆర్థిక సహాయంను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ జి లక్ష్మి న ర్సింహ్మారెడ్డి, కర్నె వీరేశం, కారుపోతుల వెంకన్న, ఎండీ సమీర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం ః** బాధిత కుటుంబాలకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుం దని



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండలంలోని రామాంజపురం, చిత్తలూరు, వంగమర్తి గ్రామాలలో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరమార్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సమరం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాదూరి శంకర్ రెడ్డి, ఎంపిటీసీ నోముల జనార్ధన్, బొమ్మగాని రవి, ఎర్ర చైతన్య, బండారు మల్లయ్య, పెరమాడ్ల నరేష్, మాదగాని అంజయ్య, వేముల గోపినాథ్, విజయ్ పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబ్ అవుతున్న శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తేదేడు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం జాతర సందర్భంగా గుడికి కలర్స్ పనులు కొనసాగుతున్నాయి. ఇట్టి పనులను మాజీ సర్పంచ్ కాగితి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# గోడకొండ్ల రిజర్వాయర్ వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు

### 50,000 అంతకుమించి నగదు తీసుకెళ్లవద్దు

### ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ డిఎస్పి జి.గిరి బాబు ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని గోడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో ఐటిబిపి కేంద్ర బలగాల సిబ్బంది, స్థానిక పోలీసులతో కలిసి చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెక్ పోస్ట్ మే13 వరకు కొనసాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని, 50,000 అంతకంటే ఎక్కు వ నగదు తీసుకెళ్తే సంబంధించిన పత్రాలు చూపించాలని డీఎస్పీ గిరిబాబు అన్నా రు. నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం (ఐఈఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం నల్లగొండ పర్యావరణ ఇంజనీర్ పి.సురేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పర్యావరణ అంశాలతో కూడిన ప్రకృతి దినాలను పొందుపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యకర్త జీడిమెట్ల రవీందర్, సహాయ పర్యావరణ ఇంజనీర్ ఎండి సజీనా బేగం, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పురుషోత్తం రెడ్డి, డాక్టర్ యం.రామకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది రహిమ, కె.నాగరాజు, విజిత తదితరులు ఉన్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న ఎస్ఎస్సి ఎగ్జామ్స్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనట్లు ఎంఈఓ గురువారావు తెలిపారు. 2వ రోజు మొత్తం 11 స్కూల్లకు సంబంధించి 588 మంది విద్యార్థులు ఉండగా, నలుగురు పరీక్షలు రాయనట్టు ఎంఈఓ తెలిపారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా హాల్ టికెట్ చూయించి ప్రభుత్వ ఆర్టీసీ బస్సులో ఉచితంగా విద్యార్థులు రావాలని ఆయన కోరారు. 9 గంటలకు ముందే పరీక్ష హాలుకు హాజరు కావాలని సూచించారు. రెండో రోజు హింధి పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో మొత్తం మూడు పరీక్ష సెంటర్లు ఉన్నట్టు ఎంఈఓ తెలిపారు. జిల్లా పరిషత్ హైస్కూల్ చింతపల్లిలో 199/200, చింతపల్లి మోడల్ స్కూల్198/200, మాతృశ్రీ హైస్కూల్ 187/188, మొత్తం విద్యార్థులు 588 మంది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.